प्रेस प्रकाशनी പ്രസ്സ് റിലീസ്

भारतीय रिज़र्व बैंक
ഭാരതീയ റിസർവ് ബാങ്ക്

वेबसाइट : www.rbi.org.in/hindi
വെബ്സൈറ്റ് : **www.rbi.org.in**
ई-मेल/ **ഇമെയിൽ** : helpdoc@rbi.org.in

**संचार विभाग,** केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई - 400 001
**ആശയവിനിമയ വകുപ്പ്**, കേന്ദ്ര കാര്യാലയം , ഷാഹിദ് ഭഗത് സിംഗ് മാർഗ് , ഫോർട്ട്, മുംബൈ- 400 001 फोन/ഫോൺ **: 022 - 2266 0502**

**తేదీ: 01/08/2024**

# అలీబాగ్ పట్టణ సహకార బ్యాంక్ లిమిటెడ్, అలీబాగ్, మహారాష్ట్ర వారిపై భారతీయ రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య జరిమానా విధింపు

'అడ్వాన్స్‌ల నిర్వహణ-UCBలు' లకు సంబంధించి ఆర్బిఐ రూపొందించిన నిర్దిష్ట మార్గనిర్దేశాలను అనుసరించకపోవడం వలన రిజర్వ్ బ్యాంక్ తనకు బ్యాంకింగ్ నియంత్రణ చట్టం -1949 లోని సెక్షన్ 47A(1)(c) తో పాటు 46(4)(i) మరియు సెక్షన్ 56 ల ద్వారా సంక్రమించిన అధికారం ఆధారంగా జులై 24, 2024 తేదీన జారీ చేసిన ఒక ఉత్తర్వు ద్వారా అలీబాగ్ పట్టణ సహకార బ్యాంక్ లిమిటెడ్, అలీబాగ్, వారి పై రూ. ₹2 లక్షలు (రెండు లక్షల రూపాయలు) ద్రవ్య జరిమానా విధించడమైనది.మార్చి 31, 2023 నాటికి బ్యాంక్ యొక్క ఆర్థిక స్థితికి సంబంధించి ఆర్బిఐ చట్టబద్ధమైన తనిఖీని నిర్వహించింది. ఈ పర్యవేక్షణ లో భాగంగా ఆర్బిఐ రూపొందించిన మార్గదర్శకాలను అనుసరించుటలో వైఫల్యానికి బ్యాంకు పై ఎందుకు జరిమానా విధించరాదో వివరణ ఇవ్వవలసిందిగా నోటీసు జారీచేయడమైనది. భారతీయ రిజర్వ్ బ్యాంకు నోటీసుకు బ్యాంకు వారి వివరణ పొందిన తరువాత, మరియు బ్యాంకుతో సంప్రదింపుల్లో భాగంగా వారి మౌఖిక వివరణ పరిగణించిన పిమ్మట, అలాగే బ్యాంకు సమర్పించిన అదనపు సమాచారం పరిశీలించిన పిదప బుల్లెట్ రీపేమెంట్ పథకం కింద నిర్ణీత నియంత్రణ పరిమితిని మించి బ్యాంకు బంగారు రుణాలను మంజూరు చేసిందన్న అభియోగం నిజమని ఆర్బిఐ తనిఖీ ద్వారా వెల్లడైనందున బ్యాంకు పై విధించిన నగదు జరిమానా సరియైనది, సహేతుకమైనదిగా నిర్ధారించడమైనది.ఇట్టి చర్య బ్యాంక్ నిర్దిష్ట నిబంధనలను పాటించడంలో లోపాలకు గాను తీసుకున్న చర్య మాత్రమే, ఇది ఆ బ్యాంక్ తన ఖాతాదారులతో నెరిపిన ఎటువంటి ఇతర ఒప్పందాల చెల్లుబాటు లేదా లావాదేవిల విషయాలకు గానీ ఉద్దేశించినది కాదు, అంతేగాక ఈ ద్రవ్య పెనాల్టీని విధించడం వలన బ్యాంకు పై ఆర్బిఐ చేపట్టే ఇతర చర్యలపై ఎటువంటి పక్షపాతం వహించదు.

**పునీత్ పంచోలి ముఖ్య**

**కార్యనిర్వహణాధికారి**

**పత్రికా విడుదల: 2024-2025/819**